క్లుప్తంగా

రాము భౌతికకాయానికి నివాళి



రాము భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న ఒడా చైర్మన్ సింగరాజు మీనా వెంకట్రావు

ఒంగోలు: వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ జిల్లా సంయుక్త కార్యదర్శి ఆబోతు రాము అనారోగ్యంతో కన్నుమూశారు. విషయం తెలుసుకున్న ఒడా చైర్‌పర్సన్ సింగరాజు మీనా వెంకట్రావు, వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు తమ్మినేని మాధవి, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి బైరెడ్డి అరుణ, 32వ డివిజన్ కార్పొరేటర్ తాడి కృష్ణలత తదితరులు ఆబోతు రాము నివాసానికి చేరుకుని భౌతిక కాయం వద్ద నివాళులర్పించారు. అధైర్యపడవద్దని, తప్పకుండా బాలినేని శ్రీనివాసరెడ్డి అండగా ఉంటారని హామీ ఇచ్చారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు

చీమకుర్తి: సంతనూతలపాడు జిల్లాపరిషత్ హైస్కూల్లోని 8వ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు చేతుల మీదుగా గురువారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, ఎంపీపీ బీ విజయ, జెడ్పీటీసీ దుంపా రమణమ్మ, దుంపా యలమందారెడ్డి, హెచ్ఎం పీ రామారావు, టీచర్లు పాల్గొన్నారు.

బైజూస్ ట్యాబ్‌లు పంపిణీ చేసిన ఎంపీపీ



ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, ఎంఈఓలు

మద్దిపాడు: మండలంలోని ఇనమనమెళ్లూరు జెడ్పీ హైస్కూల్లో 8వ తరగతి విద్యార్థులకు ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి గురువారం బైజూస్ ట్యాబ్‌లు పంపిణీ చేశారు. సీఎం జగన్ విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడుతున్నారని, ప్రతి విద్యార్థి వినియోగించుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంఈఓలు ఎంవీఆర్ ఆంజనేయులు, ఎం.శ్రీనివాసరావు, సర్పంచ్ ఏకుల ఏడుకొండలు, ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ చిరంజీవి, ఆంజిరెడ్డి, హెచ్ఎం నాగకల్యాణి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జగన్ సీఎంగా ఉంటేనే రాష్ట్రానికి మేలు



31వ డివిజన్‌లో కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ తన్నీరు నాగజ్యోతి నాగేశ్వరరావు

ఒంగోలు సబర్బన్: ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఉంటేనే రాష్ట్రం బాగుపడుతుందని 31వ డివిజన్ కార్పొరేటర్ తన్నీరు నాగజ్యోతి నాగేశ్వరరావు అన్నారు. స్థానిక విజయనగర్ కాలనీలోని వార్డు సచివాలయంలో గురువారం జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఎం వైఎస్ పుట్టినరోజును పురస్కరించుకొని కేక్ కట్ చేసి పంచిపెట్టారు. 31వ డివిజన్ పరిధిలో ఇప్పటి వరకు నేరుగా ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల వివరాల బోర్డును ఆవిష్కరించారు. డివిజన్‌లో జరిగిన అభివృద్ధిగురించి ఏఈ వివరించారు.

సీఎం పుట్టినరోజు సందర్భంగా విద్యుత్ ప్రభ ఏర్పాటు



విద్యుత్ ప్రభపై కేక్ కట్ చేస్తున్న కొమ్మూరి కనకారావు, మారం వెంకారెడ్డి

చీమకుర్తి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని చీమకుర్తిలోని 5వ వార్డు కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య, వైఎస్ భారతి సేవాసమితి అధ్యక్షురాలు పాటిబండ్ల రాజసులోచన ఆధ్వర్యంలో గురువారం రాత్రి చీమకుర్తిలో విద్యుత్ ప్రభ ఏర్పాటు చేశారు. వరుసగా ఐదోసారి ప్రభ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ప్రభపై మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు, వైఎస్సార్ సీపీ అద్దంకి నియోజకవర్గ పరిశీలకుడు మారం వెంకారెడ్డి కేక్ కట్ చేసి మాట్లాడారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు వేమా శ్రీనివాసరావు, నాయకులు పోకూరి రామకృష్ణారెడ్డి, పేరం శ్రీనివాసరావు, స్థానికులు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు



సంతనూతలపాడులో రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డి, మేయర్ గంగాడ సుజాత తదితరులు



వృద్ధాశ్రమంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న గోలి తిరుపతిరావు, సింగరాజు మీనాకుమారి



మద్దిపాడు ఎంపీపీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, నాయకులు

ఒంగోలు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, నగర మేయర్ గంగాడ సుజాత, యువ నాయకుడు బాలినేని ప్రణీత్‌రెడ్డి, నగర కన్వీనర్ కటారి శంకర్, ఒడా చైర్‌పర్సన్ సింగరాజు మీనాకుమారి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోలి తిరుపతిరావు సంయుక్తంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలంతా జగన్‌మోహన్‌రెడ్డినే మళ్లీ సీఎంగా చేసుకోవాలని భావిస్తున్నారన్నారు. నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ పాదయాత్రలో ప్రజల కష్టాలు తెలుసుకుని ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత వారికి ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ రాష్ట్రాన్ని ప్రగతిపథంలోకి తీసుకువెళుతున్నారన్నారు. వైఎస్సార్ సీపీ యువనాయకుడు బాలినేని ప్రణీత్‌రెడ్డి మాట్లాడుతూ 2004లో వైఎస్సార్‌ను గెలిపించిన ప్రజానీకం 2009లో తిరిగి పట్టం కట్టారని, 2019లో జగన్‌ను గెలిపించిన ప్రజానీకం 2024లో కూడా అదే విధానాన్ని రిపీట్ చేయబోతున్నారన్నారు. ఒడా చైర్‌పర్సన్ సింగరాజు మీనాకుమారి మాట్లాడుతూ విద్యా, వైద్య రంగాల్లో జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చిన మార్పులు పేదల జీవితాల్లో చిరస్థాయి వెలుగును నింపాయన్నారు. వైఎస్సార్ సీపీ నగర కన్వీనర్ కటారి శంకర్ మాట్లాడుతూ మేనిఫెస్టోలో ప్రకటించిన హామీల్లో 95శాతం ఇప్పటికే అమలుచేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోలి తిరుపతిరావు మాట్లాడుతూ బీసీలకు కార్పొరేషన్ల చైర్మన్ల పదవులు కేటాయించడంతో బీసీలకు 50శాతం సీట్లు కేటాయించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్‌జలీల్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు తమ్మినేని మాధవి, రాష్ట్ర కార్యదర్శి బైరెడ్డి అరుణ, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ జలీల్, మహిళా విభాగం జిల్లా కార్యదర్శి కావూరి సుశీల, ఉపాధ్యక్షురాలు జల్లిపల్లి సుబ్బులు, చింతగుంట్ల సువర్ణ, మీరావలి, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మట్టె రాఘవ, ట్రేడ్ యూనియన్ నగర అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు సామిరెడ్డి, ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ ఈదుపల్లి గురునాథం, వీరాంజనేయస్వామి దేవస్థానం ట్రస్టు చైర్మన్ దుగ్గిరెడ్డి ఆంజనేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక విశ్వసేవిక ట్రస్టులో వృద్ధులకు బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోలి తిరుపతి రావు, నగర కన్వీనర్ సుతారం శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిత్యావసరాలు అందించారు. స్థానిక మాతా శిశు వైద్యశాలలో ఒడా చైర్మన్ సింగరాజు మీనాకుమారి నేతృత్వంలో గర్భిణులు, బాలింతలకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి బైరెడ్డి అరుణ ఆధ్వర్యంలో స్థానిక హౌసింగ్ బోర్డులోని బొమ్మరిల్లు హోంకు నిత్యావసరాలు అందించారు. బధిరుల ఆశ్రమ ప్రభుత్వ పాఠశాలలో మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ జలీల్ నేతృత్వంలో అన్నదానం ఏర్పాటు చేశారు.

మద్దిపాడు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మద్దిపాడు మండలంలోని మల్లవరం విజయ భవన్‌లో సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు నాయకులతో కలిసి కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. తహసీల్దార్లు మధు, రజని, వైఎస్సార్ సీపీ నాయకులు త్రినాథ్‌రెడ్డి, సన్నపురెడ్డి రమణమ్మ, తేళ్ల పుల్లారావు, యర్ర దశరథ, రాయపాటి రమేష్, దుడ్డు వినోద్, మల్లవరం సర్పంచ్ నారా సుబ్బారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

మద్దిపాడులోని ఎంపీపీ కార్యాలయం వద్ద ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎండీఎస్ వాహనాల వారు ఎంపీపీతో కేక్ కట్ చేయించారు. అనంతరం స్థానిక పీహెచ్‌సీలో రోగులకు బ్రెడ్లు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మండవ అప్పారావు, వైఎస్సార్ డాక్టర్స్ విభాగం రీజినల్ కో ఆర్డినేటర్ సీహెచ్ జీవన్, సీనియర్ నాయకులు మోరబోయిన సంజీవరావు గుడ్డపాతల రవి, మేకల కృష్ణారెడ్డి, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బెజవాడ రాము తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తి: చీమకుర్తిలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో సీఎం జగన్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి, ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యుడు వేమా శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ క్రిష్టిపాటి శేఖరరెడ్డి, రూరల్ మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

సంతనూతలపాడు జిల్లా పరిషత్ హైస్కూలు ప్రాంగణంలో సీఎం జగన్ పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి కేక్ కట్ చేశారు. అన్నదానం చేశారు. ఎంపీపీ బీ విజయ, జెడ్పీటీసీ దుంపా రమణమ్మ, స్థానిక సర్పంచ్ దర్శి నాగమణి, దుంపా యలమందారెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సంతనూతలపాడు మండలం మద్దులూరులో వలంటీర్ల ఆధ్వర్యంలో సీఎం పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. చీమకుర్తిలో సచివాలయ సిబ్బంది అసోసియేషన్ ఆధ్వర్యంలో కే వెంగలరెడ్డితో పాటు స్థానిక సచివాలయ సిబ్బంది సమక్షంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి కేక్ కట్ చేశారు.

నాగులుప్పలపాడు: స్థానిక ఎంపీపీ క్యాంపు కార్యాలయంలో ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి, మద్దిరాలపాడు గ్రామంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఇనగంటి పిచ్చిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ మారెళ్ల బంగారు బాబు ఆధ్వర్యంలో ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు నిర్వహించారు. నాగులుప్పలపాడు బస్టాండ్ సెంటర్‌లోని మహానేత వైఎస్సార్ విగ్రహానికి నాయకులతో కలిసి ఎంపీపీ దంపతులు పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేశారు. మద్దిరాలపాడు పార్టీ కార్యాలయంలో ఇనగంటి పిచ్చిరెడ్డి, మారెళ్ల బంగారుబాబు, నాయకులు కేక్ కట్ చేశారు. నాగులుప్పలపాడు ప్రభుత్వ వైద్యశాల, కిమ్స్ ఆస్పత్రి వారిచే ఉచిత వైద్య శిబిరాన్ని ఎంపీపీ అంజమ్మ కృష్ణారెడ్డి, జగనన్న ఫౌండేషన్ చైర్మన్ వారా వీర్రాజు ప్రారంభించారు. అనంతరం 1500 మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో లిడ్ క్యాప్, శాలివాహన కార్పొరేషన్, హౌసింగ్ స్టేట్ డైరెక్టర్లు కంచర్ల సుధాకర్, పేరాల చెన్నకేశవులు, కొలకలూరి విజయ్‌కుమార్, పీడీసీసీబీ డైరెక్టర్ పెనుబోతు రంగారావు, వైస్ ఎంపీపీ కన్నా రాధ, కుమ్మూరి సుధాకర్, ఎంపీటీసీలు సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఒంగోలు సిటీ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను జిల్లా సహకార కేంద్రబ్యాంకు కార్యాలయంలో పీడీసీసీబీ చైర్మన్ వై.ఎం.ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత కేక్ కట్ చేసి పంచిపెట్టారు. సీఈఓ కోటిరెడ్డి. జీఎం కె.రాఘవయ్య, సీనియర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఒంగోలు: స్థానిక ఒగ్గులకుంట చాకిరేవు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర రజకాభివృద్ధి సంస్థ పెద్దలు గుర్రం సుబ్బన్న, పాదర్తి వెంకటేశ్వర్ల, మార్టూరి వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు మల్లిఖార్జునరావు, పాదర్తి ఆంజనేయులు, మార్టూరి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరైన వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు కోమట్ల సామిరెడ్డిలు కేక్ కట్ చేశారు. లీగల్ సెల్ ఒంగోలు నగర అధ్యక్షుడు కత్తి కోటేష్‌బాబు, కార్యదర్శి ధర్నాసి హరిబాబు, కె.సంపత్, సావిత్రి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయం వద్ద వైఎస్సార్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఎల్‌సీ పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డి, నగర మేయర్ గంగాడ సుజాత, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్ హాజరై కేక్ కట్ చేశారు. డీఈఓ వీఎస్ సుబ్బారావు, నగర మేయర్ గంగాడ సుజాత, వైఎస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కేశవరపు జాలిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.వెంకటేశ్వరరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి పాల్గొన్నారు.

కొత్తపట్నం: వైఎస్సార్ సీపీ నేతల ఆధ్వర్యంలో కొత్తపట్నం, అల్లూరు, ఈతముక్కల, కె.పల్లెపాలెం, మడనూరు, పాదర్తి, ఆలూరు, గాదెపాలెం, గుండమాల, గమళ్లపాలెం, సంకువారిగుంట, పాదర్తి, రంగాయపాలెం, మోటుమాల పంచాయతీల్లో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తిరుపతమ్మ, నాయకులు వీరేపల్లి రామచంద్రారెడ్డి, అల్లూరు సర్పంచ్ నంబూరి సూర్యనారాయణ, మిట్నసల శాంతారావు, తంబి కాంతారావు, ముట్టే కోటేశ్వరరావు, కట్టా శేఖర్, బెల్దారి రాము, పొత్తూరి కుమార్, రామలింగం సుధాకర్‌రెడ్డి, ద్వారం మురళీ తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు సబర్బన్: ఒంగోలు నగర పాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలో గురువారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగర మేయర్ గంగాడ సుజాత ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ముందుగా కార్పొరేషన్ కౌన్సిల్ హాలులో సీఎం జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు, ఓడా చైర్మన్ శింగరాజు మీనా కుమారి వెంకట్రావు, డిప్యూటీ మేయర్లు వెలనాటి మాధవరావు, కార్పొరేటర్ ఆదిపూడి గిరిజా శంకర శాండిల్య, పలువురు కార్పొరేటర్లు, ఏసీపీ కేవీ.వెంకటేశ్వర్లుతో పాటు పలువురు పాల్గొన్నారు.



ఒంగోలు నగర పాలక సంస్థ కార్యాలయంలో కేక్ కట్ చేసిన మేయర్ గంగాడ సుజాత తదితరులు



మద్దిరాలపాడులో కేక్ కట్ చేస్తున్న నాయకులు



నాగులుప్పలపాడులో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ అంజమ్మ కృష్ణారెడ్డి, నాయకులు



చీమకుర్తిలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, కన్వీనర్లు



వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో వేడుకలు..



కొత్తపట్నంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీటీసీ తిరుపతమ్మ

నీలంపాలెంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ఒంగోలు: నగరంలోని నీలంపాలెంలో ఆర్‌సీఎం యూత్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువ నాయకుడు బాలినేని ప్రణీత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. తమ కుటుంబంపై నీలంపాలెం పెద్దలు చూపించే అభిమానం మరువలేనిదన్నారు. అనంతరం పేదవారికి ఆర్థిక సాయంతో పాటు దుప్పట్లు, చీరలను బాలినేని ప్రణీత్‌రెడ్డి పంపిణీ చేశారు. ఒడా చైర్మన్ సింగరాజు మీనా వెంకట్రావు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి కావాటి రవిబాబు, 3వ డివిజన్ క్లస్టర్ ఇన్‌చార్జి బొమ్మినేని మురళి, 5వ డివిజన్ నాయకులు ఎండేటి రంగారావు, కసుకుర్తి కోటమ్మ, ప్రముఖ ఆడిటర్ గురజాల జయప్రకాష్ నారాయణ, డాక్టర్ జాలాది మణిబాబు తదితరులు పాల్గొన్నారు.



బాలినేని ప్రణీత్‌రెడ్డిని సత్కరిస్తున్న నీలంపాలెం ఆర్‌సీఎం యూత్ నాయకులు

కొత్తపట్నం: స్థానిక ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. డ్వామా పీడీ శీనారెడ్డి, ఏపీడీ పి.వెంకటస్వామి, ఎస్ఆర్‌పీ సుబ్బారావు, ఎంపీడీఓ డాక్టర్ పి.సుజాత, ఏపీఓ రత్నజ్యోతి, జేఈ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా కేంద్రీయ విద్యాలయ వార్షికోత్సవం

ఒంగోలు: ఒంగోలు కేంద్రీయ విద్యాలయ వార్షికోత్సవం గురువారం సాయంత్రం స్థానిక కేంద్రీయ విద్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ మాట్లాడుతూ ఒంగోలు కేంద్రీయ విద్యాలయంలో ఆహ్లాదకరమైన మంచి వాతావరణం ఉండడం విద్యార్థులకు ఒక వరమన్నారు. పాఠశాల ముఖద్వారం, పాఠశాల ఆవరణలో పచ్చదనం, క్యాంపస్‌లో వసతులు, కంప్యూటర్లు, సైకిల్ స్టాండ్ వంటివి ఒంగోలు ఎంపీ లాడ్స్‌తో కలిపి దాదాపు 1.50కోట్ల వరకు ఖర్చు చేశామన్నారు. 18 మంది రెగ్యులర్ టీచర్లను నియమించడంతో మంచి ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. ప్రిన్సిపాల్ సూర్యప్రకాశరావు మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయం యొక్క ఆవిర్భావం, ప్రస్తుతం చదువుతున్న విద్యార్థుల సంఖ్య, నాణ్యమైన విద్యాబోధన కోసం అనుసరిస్తున్న విధానం తదితరాలను వివరించారు.



కలెక్టర్ చేతులమీదుగా బహుమతి అందుకుంటున్న విద్యార్థులు

వార్షికోత్సవం సందర్భంగా గత ఏడాది 10+2లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్ చేతులమీదుగా బహుమతులు అందించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

చీమకుర్తి: జేవీవీ ఆధ్వర్యంలో చీమకుర్తి గురుకుల బాలికల పాఠశాలలో గురువారం నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీల్లో పలు పాఠశాలల నుంచి పాల్గొన్న విద్యార్థులు ప్రతిభ చూపారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో గోనుగుంట, దేవరపాలెం జిల్లాపరిషత్ హైస్కూళ్లు ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుచుకోగా, బాలికల గురుకుల పాఠశాల తృతీయ స్థానంలో నిలిచింది. ప్రైవేటు పాఠశాలల విభాగంలో సీపీఎస్, గౌతమ్, లిటిల్ స్టార్ హైస్కూళ్లకు చెందిన విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచారు. కార్యక్రమంలో జేవీవీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బీ జవహర్, మండల అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి చలువాది రమేష్, టీచర్లు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సంతృప్తి

కొత్తపట్నం: మండలంలో ఉపాధి పనులు సమర్థవంతంగా జరిగాయని అధికారులు గుర్తించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించారు. డ్వామా పీడీ శీనారెడ్డి, ఏపీడీ పి.వెంకటస్వామి, ఎస్ఆర్‌పీ సీహెచ్ సుబ్బారావు, వై శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీడీఓ డాక్టర్ పి.సుజాత ఆధ్వర్యంలో సామాజిక తనఖీ నిర్వహించారు. 15 పంచాయతీల్లో జరిగిన వర్కులను ఎస్ఆర్‌పీలు చదివి వినిపించారు. మట్టి పనులు చేసిన ప్రాంతాల్లో వర్షం నీరు ఉన్నందున కొలతలు తీయలేకపోయామని ఎస్ఆర్‌సీలు తెలిపారు. 2022–23 ఆర్థిక సంవత్సరానికి 982 వర్కులకు గాను రూ.6.59 కోట్లు పనులు జరిగాయన్నారు. మస్టర్లు వేయకుండా నగదు జమ చేశారని, మిగిలిన పనులన్నీ బాగా ఉన్నాయన్నారు. ఏపీఓ రత్నజ్యోతి, జేఈ చంద్రశేఖర్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



సామాజిక తనిఖీలో మాట్లాడుతున్నడ్వామా పీడీ శీనారెడ్డి

ఒంగోలు రూరల్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఒంగోలు ఎంపీపీ పల్లపోలు మల్లికార్జున రెడ్డి, ఎంపీడీఓ పి.అజిత ఆధ్వర్యంలో కార్యక్రమం సాగింది. ఈ సందర్భంగా 14 గ్రామాల్లో చేసిన ఉపాధి పనులు, ఖర్చు చేసిన వ్యయాల గురించి వివరించారు. ఈ సందర్భంఘా ఆడిటర్లు, డీఆర్‌పీలు రికార్డులు పరిశీలించి అవకతవకలు లేకపోవడంతో సామాజిక ఆడిట్‌ను ఆమోదించారు. కార్యక్రమంలో పీడీ శీనారెడ్డి, ఏపీఓ దుర్గా వెంకట్రావు, ఏపీఎం గోపినాథ్, ఏఈపీఆర్ శేషగిరి, కార్యాలయ ఏఓ శ్రీనివాసరెడ్డి, ఈటీపీఆర్డీ రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

సామాన్యులకు సైతం కార్పొరేట్ వైద్యం

- సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అభినందనలు తెలిపిన ఎంపీపీ అరుణ

మద్దిపాడు: డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో ఇప్పటి వరకూ ఉన్న ఐదు లక్షల రూపాయల పరిధిని రూ.25 లక్షల వరకూ పెంచుతూ ప్రతి సామాన్యుడు కార్పొరేట్ వైద్యం చేయించుకునేందుకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి అభినందనలు తెలిపారు. గురువారం స్థానిక మండల కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజల ఆరోగ్యం కోసం ముఖ్యమంత్రి కంకణం కట్టుకున్నారని కొనియాడారు. ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ హేమంత్ మాట్లాడుతూ మండలంలో గతంలో మూడు వేల మంది మాత్రమే ఆరోగ్యశ్రీలో అర్హులుగా ఉన్నారని, ప్రస్తుతం జగన్ సీఎం అయ్యాక 12 వేల మందికిపైగా ఆరోగ్యశ్రీ కార్డులు అందుకుంటున్నారని వెల్లడించారు. సీఎం జన్మదినం సందర్భంగా ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. త్వరలో అందరికీ వలంటీర్ల ద్వారా కార్డులు పంపిణీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, తహసీల్దార్ రజనీకుమారి, పీహెచ్‌సీ డాక్టర్ జగదీష్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మండవ అప్పారావు, వైఎస్సార్ సీపీ డాక్టర్స్ ఫోరం రీజినల్ కో ఆర్డినేటర్ చిడితోటి జీవన్, నాయకులు బెజవాడ రాము, గుడ్డపాతల రవి, మజీద్, శ్రీకాంత్, నాగమల్లీశ్వరి, బొమ్మల రామాంజనేయులు, దేవదాసు, పలువురు నాయకులు పాల్గొన్నారు.



ఆరోగ్యశ్రీ కొత్త కార్డులు అందిస్తున్న ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి.